## నిరీక్షణ, శక్తి కి తలపులేవి దేవుని గృహమునకు ఇవి ఎలా సంబందితమయినవి?

హెబ్రి 3:2-6

ప్రతీ యిల్లు ఎవడైనను ఒకని చేత కట్టబడుతుంది, అయినను సమస్తమును కట్టిన వాడు దేవుడే. మరియు మోషే ఆయన యిల్లంతటిలో నమ్మకమయిన దాసుడుగా ఎంచబడ్డాడు. కాని అంతము వరకు విశ్వాసమును, నిరీక్షణ యందు ఆనందమును కలిగియుండుట ద్వారా ఎవరికయితే మందిరముగా కట్టబడుతున్నామో, ఆ యింటి మీద ఆయన కుమారుడుగా యేసువారు ఉన్నారు.

హెబ్రి 6-18-19 ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి

1) దేవుడు అబద్ధమాడుట అసాధ్యం 2) నిరీక్షణ మన ఆత్మకు లంగరు వలె పనిచేస్తుంది.

**మెదటిగా నిరీక్షణ అనే పదం కింగ్ జేమ్స్ వెర్షన్ లో రూతు 1:12 నందు ప్రస్తావించబడింది.**

రూతు 1:12 నా కుమార్తెలారా, తిరిగి వెల్లుడి, నేను పురుషునితోనుండలేని ముసలిదానను. నాకు నమ్మిక కలదని చెప్పి ఈ రాత్రి పురుషునితో నుండి కుమారులను కనినను, నమ్మిక అనే పదానికి హెబ్రు డిక్షనరి h8615 నందు శబ్దార్ధ ప్రకారం త్రాడు; అలంకారప్రాయంగా ఎదురు చూడడం: ఆశ పడిన వాటి మీద నిరీక్షణ కలిగివుండుట.

**త్రాడుగా తర్జుమ చేయబడిన పదం మొట్టమొదట యెహోషువ 2:17-21**

ఆ మనుష్యులు ఆమెతో ఇట్లనిరి యిదిగో మేము ఈ దేశమునకు వచ్చువారము గనుక నీవు మా చేత చేయించిన యీ ప్రమాణము విషయమై మేము నిర్ధోషులమగునట్లు నీవు మమ్మును దించిన ఈ కిటికీకి ఈ ఎఱ్ఱ దారమును కట్టి నీ తండ్రిని నీ తల్లిని నీ అన్నదమ్ములను నీ తండ్రి యింటి వారినందరినీ నీ యింట చేర్చుకొనుము. నీ యింటి ద్వారములోనుండి మొదట వచ్చువాడు తన ప్రాణమునకు తానే ఉత్తరవాది, మేము నిర్ధోషులమగుదుము. అయితే నీ యొద్ద నీ యింటనున్న యెవనికెగాని యే అపాయమయినను తగిలినయెడల దానికి మేము ఉత్తరవాదులము. నీవు మా సంగతి వెల్లడి చేసిన యెడల నీవు మా చేత చేయించిన యీ ప్రమాణము విషయములో మేము దోషులముకామనిరి.

అందుకామె మీ మాట చొప్పున జరుగునుగాక అని చెప్పి వారిని వెల్లనంపెను. వారు వెల్లిన తరువాత ఆమె ఆ తోగరు (ఎఱ్ఱని) దారమును కిటికీకి కట్టెను.

త్రాడు (తోగరు దారము) = నిరీక్షణ = విడుదల - రక్షణకు గుర్తు - ఎరుపు - రాహబు ఇంటి వారందరూ రక్షింపబడిరి.

నిరీక్షణ జీవనాదారము - రక్షణ వర్తమానము చరిత్రలోనే కేంద్ర బిందువు వంటిది.

- హెబ్రి 11:1 విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమయినవి ఉన్నవనుటకు ఋజువైయున్నది.
- నిరీక్షణ నీ విశ్వాసమును త్రాడువలె దేవుని వాగ్దానమునకు అతుకబడెటట్టు చేస్తుంది. ఆయన వాక్యమందలి నిరీక్షణ నీ యొక్క లంగరు వంటిది.
- మీరు ఎప్పుడయినా నావను ఎక్కారా? లంగరు నావ అటు ఇటు కొట్టుకొని పోకుండా ఆపుతుంది.
- గాలి, అలలు, ప్రవాహాలు, వరదలు వంటివి...

⇨ భయం, సందేహం, క్షమాపణ ఇవ్వలేని స్థితి, నిరుత్సాహం, భంగపాటు, నిరాశ, క్రూరత్వం.

- నీ నిరీక్షణ దేవుని వాక్యంతో లంగరు వేయబడితే, నీవు కదల్చబడవు. కీర్తనలు 15:5.
- నీ లంగరు భయం, సందేహం, నిరుత్సాహం, బంగపాటు, నిరాశ, క్రూరత్వంతో ముడివేయబడితె దానిని ఇప్పుడే తెంచివేసేయి. వెంటనే దేవుని వాక్యమందలి వాగ్దానముతో ముడివేయబడు.

⇨ మీలో ఎవరయినా ఇటువంటి భయం, నిరాశ, నిరుత్సాహంలలో ముడివేయబడినవారు ఉన్నారా?

⇨ ఇదే మంచి అవకాశం, వెంటనే దానిని తెంచివేయండి.

- ప్రార్థిస్తున్నాను - రోమా 15:13 కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తినొంది, విస్తారముగా నిరీక్షణగలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక.
- **మీలో ఎంతమంది యేసువారి రెండవ రాకడ యందు నిరీక్షణ కలిగియున్నారు?**

**యేసువారు దేనికొరకు ఎదురు చూచుచున్నారు?**

2పేతురు 3:2-4 అపహాస్యకులు ఆయన రెండవ రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? అని అందురు.

**దేవుని శ్రద్ధ యేమయివున్నది?**

లూకా 21:07 అంత్యకాలమునకు గుర్తులు. లూకా 21:34-36 మీ హృదయములను ఒకవేళ తిండి వలనను మత్తువలనను ఐహిక విచారమువలనను మందముగా వున్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి వచ్చినట్టు రాకుండా మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి. కాబట్టి మీరు జరుగబోవు వీటినెల్లను తప్పించుకొని, మనుష్యకుమారుని యెదుట నిలువబడుటకు శక్తిగలవారగునట్లు ఎల్లప్పుడు ప్రార్ధన చేయుచు మెలకువగా ఉండుడని చెప్పెను.

**ఆ దినముగాని ఆ సమయముగాని ఎవరికీ తెలియదు.**

మార్కు 13:32-33 ఆ దినము గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు, జాగ్రత్తపడుడి. మెలకువగా ఉండి ప్రార్ధన చేయుడి. ఆ కాలము ఎప్పుడు వచ్చునో మీకు తెలియదు.

ఆయన దేనికొరకు ఎదురు చూస్తున్నారు? దేవుడు దేనికొరకు కనిపెట్టుచున్నారు?

హెబ్రి 10:12-13 ~~ఈ~~యన ఐతే పాపముల నిమిత్తమై సదా మేము నిలుచు బలిని అర్పించి, అప్పటినుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడాయెను.

రోమా 16:20 సమాధానకర్తయగు దేవుడు సాతాను మీ కాళ్ళ క్రింద శీఘ్రముగా చితక తొక్కించును. మన ప్రభువైన యేసు క్రీస్తు కృప మీకు తోడైయుండునుగాక!

**ఆయన పాద పీఠం ఎక్కడ?**

కీర్తనలు 110:1-2 ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు నేను నీ శత్రువులను నీ పాధములకు పీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము. యెహోవా నీ పరిపాలన దండమును సియోనులో నుండి సాగ జేయుచున్నాడు. నీ శత్రువుల మధ్యను నీవు పరిపాలన చేయుము.

- రాజు ఆశీనుడగునప్పుడు మాత్రమే పాధపీఠం ఉపయోగిస్తారు. కీర్తనలు 22:3
- లూకా 20:42-44 కీర్తనలు 110:1 చూడుడి.

- పాధపీఠం = సియోను, దావీదు గుడారము, 24/7 ప్రార్ధన, స్తుతి ఆరాధన, (కనిపెట్టి ప్రార్థించు స్తుతి). కీర్తనలు 2:6-9.

**ప్రభువు రాకడ సమయాన్ని వేగవంతం చేయడంలో మనవంతు పాత్ర పోషించగలం.**

2పేతురు 3:10-13 అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును, పంచ దూతములు మిక్కుటమయిన వేండ్రముతో లయమైపోవును. భూమియు దానిమీద ఆకాశమును రాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక ఆకాశములు రవులు కొని లయమైపోవునట్టియు, పంచదూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినవు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు (త్వరపెట్టుచు) మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను. అయినను మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశములు కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము, వాటియందు నీతి నివసించును.

**కనిపెట్టి ప్రార్ధన చెయుటయే ఒక తాళం అపోస్తులు 15:16 ఆ సమయానికి ఒక ముంగుర్తు.**

- సియోను పర్వతం మీద నిర్మించిన గుడారములో 24/7 ప్రార్ధన, స్తుతి, ఆరాధనను ప్రారంబించాడు దావీదు మహారాజు.

- నిర్మాణం కంటే24/7/365 రోజు సంవత్సరమంతా ఈ విధంగా జరుగుటకు కావలిసిన బృందం, జట్టుయొక్క నిర్మాణంకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు.

- ఒక సంఘం ఒక రోజు అనేది పురాతన కాలంలో దావీదు స్థాపించిన ఆవ్యుహత్మకమయిన పద్ధతికి నవీన స్వరూపం.

**సంఘం, దేవుని గృహం ఒక ప్రార్ధనా మందిరంగా ఆయన పాధపీఠం సులభరతం చేస్తుంది.విధేయులయ్యారు. నీవు సమ్మతింపగలవా?**

హెర్రెన్‌హాట్ - మొరావియన్ 100సం!! 24/7 ప్రార్ధనా సమావేశాఅన్ని ప్రారంబించి నవీన సువార్తీకరణ చలనాన్ని తీసుకునివచ్చారు.

**హెర్రెన్‌హాట్ - 12మందితో ప్రార్ధన ప్రారంబించారు.**

- హెర్రెన్‌హాట్ = దేవుని కొరకు ఎదురుచూశారు. వారు మొరావియన్‌లోని హింసించబడిన క్రైస్తవులను తన భవంతికి నడిపించిన ఒక గొప్ప వ్యక్తిని కలిసారు.

- విభజనతో ప్రారంబం అయి - ఐక్యతకు నడిచింది. వారిలో ఐక్యత వైపు నడిపిన ఒక మార్గం ఏంటంటే వారు కనిపెట్టి ప్రార్ధించుట మరియు 100సం!! 24/7 ప్రార్ధన కూటమి.

వారు ప్రార్ధించారు, విధేయులయ్యారు. **నీవు సమ్మతింపగలవా?**

హొషేయా 10:12 నీతి ఫలించునట్లు మీరు విత్తనము వేయుడి. ప్రేమయను కోత మీరు కోయుడి. యెహొవాను వెదకుటకు ఇదే సమయము గనుక ఆయన ప్రత్యక్షమై మీ మీద నీతి వర్షము కురిపించునట్లు ఇదివరకెన్నడును దున్నని బీడు భూమి దున్నుడి. బీడు భూమి దున్నుట... ఎట్లు?

- క్రీస్తు నిన్ను కనిపెట్టి ప్రార్ధించుటకు పిలుస్తున్నారు.
- ఉపవాసం మరియు ప్రార్ధనష

- ప్రార్ధన సమయాలలో ఏకీకృతం అయి సంఘంగా ప్రార్ధించండి.
  యోవేలు 2
  www.1church1day.org - ద్వారా మీ అంగీకారం కోరుతున్నాము.
- ఏకీకృతమవుటకు
- పరస్పర మౌలికతకు
- కలిసి పనిచేయుటకు
- ఒకరితో ఒకరు
- ఈ మా వెబ్‌సైట్ దర్శించండి, మీ మొబైల్ లో అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోండి. www.1church1day.org http://www.1church1day.org/india-prayer-league.htm1

⇨ ఒక సంఘం ఒక రోజు ప్రతీ నెల 24/7 ప్రార్ధించుట

⇨ 31 సంఘాలు కలిసి 24/7 రోజులు ప్రార్ధిస్తూ కలిసి గొప్ప గుడారాన్ని కట్టుట.

⇨ సమాజంలోని 7 శ్రేణుల నుండి పెద్దలు, నాయకులు ప్రార్ధిచాల్సిన అంశాలను తెలియజేస్తారు.

**ప్రార్ధనకు తాళపుచెవి**

1. యెషయా 22:22 దావీదు తాళపుచెవి

2. అపో 2:29-31 క్రీస్తు ప్రభువుల వారు సింహాసనము మీద ఆశీనడగుట గూర్చి ప్రవచనాత్మకంగా ముందే చూచి చెప్పాడు.

3. అపో 15:16-17 దావీదు గుడారము

4. దేవుని సన్నిదియే అన్నింటికీ మూలాధారం. కీర్తనలు 68:2, 16:9, 17:2

5. దేవుడు ఆయన సన్నిధి యొక్క గృహనిర్వాహకత్వానికి ఆయన సేవకులను పిలిచియున్నాడు - యెష 56:7 (ప్రార్ధనా మందిరం)

6. యేసువారు రాజ్య సువార్తను ప్రకటించారు - మత్తయి 4:23

**దేవుని రాజ్యం:**

1. మీ మధ్యన వున్నది - లూకా 17:20-21
2. దృశ్యములు ఆనిత్యములు అదృశ్యమైనవి నిత్యములు 2కొరింధి 4:18
3. దేవుని నిర్మాణం నిత్యమయినది 2కొరింధి 5:1
4. దేవుని రాజ్యం మీ మధ్యనే ఉన్నది రోమా 14:17
5. మొదటి వ్యూహాత్మక పద్ధతి - దేవుని సన్నిధిని ఆహ్వానించడం
6. సంఘ పరిపాలన దేవుని సన్నిధికి గృహ నిర్వాహకత్వమే ఎపెసి 3:10

4 రకాల దేవుని పరిపాలన

1. వ్యక్తిగతం - లూకా 17:20-21, మత్తయి 7:12, ప్రకటన 22:14
2. కుటుంబం - ఎపెసి 5:22, 6:4
3. సంఘం - ఎపెసి 2:19-21, మత్తయి 16:18, 1తిమోతి 3:1-13, తీతు 1:5-10
4. పౌర సంబందితమయిన - 1తిమోతి 2:1-4, రోమా 13:1-2

ఎ) వ్యాపారం

**శక్తి రెండు తాళపుచెవులు**

1. ఎక్సోసియా - అధికారము

ఎ) మత్తయి 28:18 - పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇవ్వబడియున్నది.

బి) మత్తయి 9:16 - పాపములను క్షమించుటకు అధికారం యేసుకుగలదు.

సి) మత్తయి 8:5-13 శతాధిపతియొక్క సేవకున్ని యేసు స్వస్థపరచుట.

డి) న్యాయస్థానముయొక్క అధికారాన్ని గౌరవించుట - 2కొరింధి 10:13-15, అపో 17:26

2. డ్యునామిస్ - బలం, శక్తి

ఎ) మత్తయి 6:13 దుష్టుని నుండి తప్పించుము, రాజ్యము, శక్తి, మహిమ నిరంతరం నీవైయున్నవి తండ్రి.

బి) లూకా 4:14 పరిశుద్ధాత్మ శక్తితో యేసువారు తిరిగి వచ్చుట (40దినాల ఉపవాసం తరువాత)

సి) వ్యక్తిగతమయినది మరియు ఏకీభవించుట

డి) అనేకమయిన సంఖ్యకు మించి కారణాలు

**కీర్తి**

- 1పేతురు 2:17
- దేవుని వాక్య లేఖనాలలో సగం కంటే ఎక్కువసార్లు కీర్తి అనే పదం ఆర్ధిక ఏర్పాటును గురించే తెలుపుతుంది.

⇨ 1తిమోతి 5:17, నీ తల్లిని తండ్రిని సన్మానింపుము

- దావీదు గుడారానికి అనేక వాటిలో ఒక కీలక అంశం ఏంటంటే:-

⇨ దశమబాగంతోను, అర్పణలతోను ఆరాధించుట

⇨ దేవుని పనిని చేయువారికి తగిన రీతిలో పంచుట, తద్వారా వారు ప్రార్ధించుటకు, ఆరాధించుట పురికొల్పబడుట.

**నా అభిప్రాయం - బలపరచుట**

- దేవుని సంఘాన్ని పిలువబడినవారిని ఐక్య పరచుటకు, అపోస్తులుల వనరుల స్థానం (Apostalic Resource Centres) ను స్థాపించుట

⇨ హబ్బు (చక్రం నాభి) - సైకిల్ చక్రం యొక్క హబ్బువలె, అందరు కలిసేస్థానం

⇨ 24/7 ప్రార్ధన ద్వారా గుర్తింపబడింది

⇨ గుమ్మముల యొద్ద పెద్దలను సమకూర్చుట, సమాజంలోని 7 శ్రేణులలో పెద్దలను ఏర్పాటు చేయుట.

⇨ యేసువారి రక్షణ సువార్తను ప్రకటించుట

- మిమ్ములను స్వపరిపాలకులుగా, స్వీయపోషకులుగా, స్వీయ ప్రసారణలుగా శక్తివంతులను చేయుట.

⇨ అపో!! నాని - నిర్మాణ పద్ధతి, నిర్మాణ కళను వివరిస్తారు

⇨ ప్రార్ధనాగోడను నిర్మించుట ఎట్లు

ఒక సంఘం ఒక రోజు వ్యూహాత్మక పద్ధతి:-

1. మా వెబ్‌సైట్‌ను ఇంగ్లీషు నుండి తెలుగులోకి తర్జుమ చేసుకోండి ఇలా...

2. తర్జుమా కొరకు మా వెబ్‌సైట్ ను దర్శించండి

3. మొబైల్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకోండి

4. విలాప 5:14-18 నిర్మానుష్యం అయినప్పుడు సియోనుయొక్క లక్షణాలు ఇక్కడ వివరించారు. అక్కడ 24/7 స్తుతి ఆరాధన ప్రార్ధన లేదు, గుమ్మములయొద్ద పెద్దలు కలిసివుండడంలేదు.

ఎ) పూర్వ కాలపు పద్దతులలో రాజులు, పెద్దలు నిర్ణయాలు తీసుకోవడానికి ఊరి గుమ్మం యొద్ద కూడుకునేవారు.

5. పూర్వపు పద్దతిలో - నవీన ప్రణాళికతో - దేవుని సన్నిధిని ఆహ్వానిద్దాం

ఎ) మన తండ్రియొక్క ప్రార్ధనా మందిరాన్ని కట్టుటకు దేవుని సంఘాన్ని ఐక్య పరచుటకు మార్గం సిద్ధం చేద్దాం.

బి) మనందరికీ మేలయింది సి) ద్వారముల యొద్ద మరల పెద్దలను కూర్చుండబెడదాం

**సంఘం యొక్క పరిపాలన**

1. ఎపెసి 2:19-22

2. ఎపెసి 4:7-16, ఎ)ఈ ఐదు రకాల పరిచర్యలు సంఘాన్ని సన్నాహం చేయడానికి ఇవ్వబడ్డాయి.

3. అబద్ధ బోధకులు ఈ రోజుల్లో చాలామంది వున్నారు. అసలు అబద్ధమునకు సత్యమునకు తాడా ఏంటి? ఎ) దురాశ, అధికార కాంక్ష, ధనాశ బి) యూదా సి) 2పేతురు 2:1-22

4. సంఘంయొక్క ఉద్దేశ్యం

ఎ) యేసువారి రాజ్య సువార్తను ప్రకటించుట - మత్తయి 4:17

బి) అధికారులకు నాయకులకు దేవుని జ్ఞానాన్ని తెలియజేయుట - ఎపెసి 3:10

**ఎందువల్ల దేవుని ప్రార్ధనామందిరం నిర్మించబడలేదు? ఎందుకు యేసువారు ఇంకా తిరిగి రాలేదు?**

1. ఎపెసి 4:15-16 - ప్రేమ యందు సత్యం పలుకపోవడం వలన

2. హగ్గయి 1:9 (ప్రతి ఒక్కరు సొంత గృహాలమీదనే సృష్టించారు)

ఎ) ఐక్యతతో ఉండుటవలన ఎక్కువ శక్తి కీర్తనలు 133

బి) ద్వితీ 26, ఆయన నామమునకు మందిరంగా ఏర్పరచబడిన స్థలముకు మీ దశమ భాగములు, అర్పణలు తీసుకుని వెల్లుట.

సి) అర్పణలు, దశమ భాగములు ఆరాధనలో ప్రదానమయిన పాత్రయి వున్నది.

3) నమ్మకత్వం లేకుండా ప్రజలను నడిపించుట, నడిపిస్తూ గృహనిర్వాహకత్వంతో ఉండుట వలన దేవుని ప్రార్ధనా మందిరం నిర్మించడుటలేదు.

**మత్మమయిన గృహనిర్వాహకత్వమునకు పిలువబడుట**

దేవుని మందిరాన్ని కట్టుట

2కొరింధి 5:1 - భూమి మీద మన గుడారమయిన యీ నివాసము శిధిలమయినను, చేతి పనికాక దేవుని చేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకందు మనకున్నదని యెరుగురము.

**వరముల పరీక్ష**

1. ఎఫెసి 4, రోమా 12 మరియు 1కొరింధి 12 అనుసరించి
2. ఎఫెసి 4:11-15 - 5 విధాలయిన పరిచర్యలు ద్వారా దేవుని సేవకులను సన్నద్ధం చేయుట
3. ఎఫెసి 2:19-21 - అపోస్తులు, ప్రవక్తలు ప్రధానమయిన పాత్రలు

**సంఘాన్ని నిర్మించుటకు సన్నద్ధం చెయుటకు దేవుడిచ్చిన వరములు**

ఎఫెసి 4:11
- అపోస్తులు అను పదం 81 పర్యాయాలు ప్రస్థావించబడింది
- ప్రవక్తలు - 150
- సువార్తికులు - 3
- పాష్టర్లు - 18
- బోధకులు - 58

- దేవుని పరిచర్య చేయుటకు సంఘాన్ని బలపరచుటకు ఒకరికొకరు ఒకరు అనే ఆలోచనతో దేవుడు మనలను పిలుచకొన్నాడు - ఎఫెసి 4:16 మరియు 1కొరింధి 12:12-14

1కొరింధి 12:28-31 - కార్యాచరణయొక్క క్రమము తెలియజేస్తుంది. 13వ అధ్యాయం ప్రేమను పునాధిగా పరిచయం చేసింది.

**ఆత్మ బహుమానాల ఉద్దేశ్యం**

- అపోస్తులు - దేవుడు మొదటి ప్రాధాన్యత కలిగిన వాటిని చేయుటకు ఉపయోగించుకొనువారు.

⇨ బలము - బుద్ధ వాక్యమను వరము, ప్రత్యక్షత, విశ్వాసం అద్భుతాలు.

⇨ సంస్థాగత నిర్మాణము, కార్యశీలత వివరించువారు.

⇨ కలిసి పనిచేస్తూ వ్యక్తిగత ఆత్మీయ గురిని చేరుటకు దేవుని హృదయాన్ని కలుగునట్లు చేయుట.

⇨ బలహీనతలు - దర్శనం యొక్క నెరవేర్పు కొరకు ప్రయాసతో ప్రజలను

⇨ ప్రవక్తలతో కలిసి పనిచేయుట

- ప్రవక్తలు:-
- ప్రజలలో దేవుని సన్నిధికొరకు, దేవుని వాక్యం వినుటకొరకై ప్రేమను కలిగి ఉండుట
- బలము - ప్రవచన వరములు, ప్రవచనములు, జ్ఞానవాక్యం, మొ!!
- ప్రతి ప్రక్త విజ్ఞాపన చేయువాడు, విజ్ఞాపన చేయు ప్రతీ వాడు ప్రవక్త కాదు.
- ప్రతీదానిలో వ్యత్యాసమును గుర్తించును.

● బలహీనతలు - వ్యత్యాసముగా చూచుట, కొన్ని పర్యాయాలు సొంత అభిప్రాయలు కలిగియుండుట, ప్రతీసారికాదు గాని కొన్ని పర్యాయాలు అపసవ్యంగా ఉండుట. (ఉదా. మోషే, యోసేపు)

● <u>పాస్టర్లు:-</u>

● దేవుని కుటుంబం పట్ల ప్రేమ కలిగియుండుట

● బలములు - సహవాసంకొరకు ప్రయాస, వ్యక్తికతంగా ప్రజలను కలిసి పరిచర్య చేయుట.

● గొర్రెలలో ఉండుటకు ఇష్టపడిన కాపరి వంటి వాడు

● దయా వరమును కలిగియుంటారు

● బలహీనతలు - ఈ దయా వరము ఒక్కోసారి దేవుని కృపా పరిధిని దాటి ఉండుట

● <u>బోధకులు:-</u>

● దేవుని వాక్యం కొరకై ప్రేమ కలిగి ఉంటారు

● బలము - వాక్యాధ్యానం కొరకై ఆతృత కలిగియుండుట

● బలహీనతలు - కొన్ని పర్యాయాలు పిడివాదం కలిగియుండుట, బాధ్యతారహితుడుగా ఉండుట, ప్రజలలో సమయాన్ని తక్కువగా గడుపుట

● <u>సువార్తికులు:-</u>

● నశించిపోయేవారి పట్ల ప్రేమ కలిగియుండుట

● బలము - దయ, ప్రేమ ఇచ్చుట, ప్రతీ ఒక్కరితో స్నేహశీలత కలిగియుండుట

● బలహీనతలు - పాస్టర్లు కలిగియుండే బలహీనతలు, పాప గద్దింపును మానుట,

● కొన్ని పర్యాయాలు దేవుడు చూపకూడదని అనుకున్నచోట్ల కూడా దయ కలిగియుంటారు.

**సంఘంయొక్క ప్రభుత్వ విధానం**

● 1తిమోతి 3, తీతు 1

● బిషప్/ఎపిస్కోపియా మరియు పెద్దలు/ప్రెస్బిటర్

● అపోస్తులు మరియు ప్రవక్తలు సంఘ పరిపాలనను నిర్మించుట

● బిషప్/నాయకులు పెద్దలతో కలిసి పనిచేయుటకు పరిచారకులను నియమించుట

● యెషయా 9:7 ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమము కలుగునట్లు

● సమాజంలో 7 శ్రేణుల ద్వారా నాగరికత అభివృద్ధికొరకు సంఘాన్ని నడిపించుట

● యెషయా 2:2-3 మరియు మీకా 4:1-2

● ఒక ప్రాంతంలోని సంఘాలను ఐక్య పరుచుటలో ఒక చర్చి ఒక రోజు ఉపయోగకరంగా ఉంటుంది

● లూకా 5:4 - నీవు దోనెను లోతుకు నడిపించి, చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని చెప్పెను.

**పెద్దల ఆలోచన పరిషత్‌ను స్థాపించుట ఎట్లు**

1. యెషయా 9:6-7
2. విలాప 5:14-18
3. సామెతలు 24:3-7
4. 7 శ్రేణులు

5. యెషయా 9:6-7

6. నమ్మకమయిన, అనుకువ కలిగిన అధ్యక్షున్ని ఎన్నుకోండి

ఎ) 1 థెస్స 5:21 - ప్రతీ ఒక్కరినీ పరీక్షించి, నిరూపణ చేసుకోండి

బి) 2 థెస్స 2:2 - నమ్మకమయిన వ్యక్తికి ఒప్పగించండి

1) ఆత్మఫలము - గలతి 5

2) బహుమానాలు

3) సామర్థ్యం, నైపుణ్యత

ఒక సంఘం ఒక రోజు వదిలవేయు విషయం మరియు తెలియజేయు శిక్షణ,

1. అపోస్తుల వ్యూహాత్మక అభివృద్ధికి 8 సూత్రాలు

2. 7 అంతకంటే ఎక్కువ మందిని పురుషులను/స్త్రీలను 7 శ్రేణులకొరకు ముందుగా ఎన్నుకొనుట

3. లక్ష్యం యొక్క నియమావళిని తెలియజేయుట

4. సులభతరం చేయుటలో ప్రతీ ప్రధాన అధ్యక్షునియొక్క పాత్ర

ఎ. 2 ప్రశ్నలు అడుగుట

1) మార్పు ఏ విధంగా ఉండాలి, దేనికొరకు ప్రార్థించాలి, ఏమి చేయాలి

2) మార్పును ఎలా కొలవాలి

5. క్లుప్త సమాచారం తీసుకోవాలి

6. జ్ఞానముతో ప్రార్థించుట

7. ఫలితాలను పరీక్షించుట

8. ఒక చోట అందరూ కలిసి ప్రార్థించుటకు ప్రణాళికను సిద్ధపరచుటకు, సమాచారాన్ని తెలియజేయుటకు ప్రోత్సహించుట

<u>గమనిక:</u> వీరు 12 మంది లక్ష్యాన్ని నిర్దేశిస్తారు. 12 పెద్దల పరిషత్‌లు. పరిషత్ లు నేను తెలియజేసేవి, ఇది ముగింపు కాదు.

ఇది ఎ.ఆర్.సి. (అపోస్తులుల వనరుల కేంద్రం) ఉండే రూపం. ఒక సంఘం ఒక రోజు దీనిని నిర్మించుటకు సహకరిస్తుంది.

1. నీ నరగం/పరిచర్యలో

ఎ) ప్రతీ కుటుంబం ఇతర రెండు కుటుంబాల కొరకు ప్రార్థించుట - గోడను నిర్మించు అను (Build The Wall) అనువాద పుస్తకం చదవండి.

బి) ప్రతీ నెలలో ఒక రోజు ఒక సేవకుడు తన సంఘం 24/7 గంటలు కనిపెట్టి ప్రార్థించుటకు నడిపిస్తారు.

సి) నీ సంఘం కొరకు, గ్రామం, పట్టణం, ప్రాంతం, దేశం కొరకు మరియు http://www.1church1day.org/india-prayer-legue.html లో అందరు ప్రార్థన లక్ష్యాల కొరకు ప్రార్థించండి.

2. ఇదే క్రమం ప్రతీ గ్రామం, పట్టణం, దేశంలో పనిచేస్తుంది.

3. కలిసి పనిచేయుటకు, ప్రార్థించుటకు సంఘాలలో ఐక్యత కల్పించుట.

ఎఫెసి **17-21** నుండి మీ కొరకు ప్రార్ధిస్తున్నాను. నీవు దేనికొరకు పిలువబడ్డావో తెలియజేయు ఆత్మ ప్రత్యక్షత, జ్ఞానం మీరు కలిగియుందురు గాక!

యేసు నామంలో
టీమ్ టెలర్, అపోస్తులు.

7 శ్రేణులు/పర్వతాలు




24/7/365 నాయకత్వ సారధ్యం + ప్రజలలో నైతిక, ఆత్మీయ బలమునిచ్చే 7 పర్వతాలుగా పిలువబడ్డాయి.

## 12 పెద్దల పరిషత్‌లు




1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31
ఎ.ఆర్.సి.
సంఘం
వ్యాపారం
ప్రభుత్వం
మీడియా/కళలు, వినోద రంగం
విద్యారంగం
ఆరోగ్య రంగం
కుటుంబం
అపోస్తులు
ప్రవక్తలు
సువార్తికులు
పాష్టర్‌లు
బోధకులు

అపోస్తులు రీసెర్చ్ సెంటర్ () ఇలా ఉంటుంది. 1church1day వ్యూహాత్మక ప్రార్ధన వలన మీరు:

1) మీ సంఘములలో/పరిచర్యలలో

అ) ప్రతీ కుటుంబం ప్రతీ రోజూ వేరే రెండు కుటుంబాల కొరకు ప్రార్ధిస్తారు - బిల్డ్ ది వాల్(build the wall) అనే పుస్తకం చూడండి.

ఆ) ప్రతీ నెల సేవకుడు తమ సంఘాన్ని ఒక రోజు 24గంటలు ప్రార్ధనకై ప్రోత్సహిస్తారు.

ఇ) మీ గ్రామం కొరకు, మీ పట్టణం కొరకు, మీ సంఘము కొరకు అలాగే http://www.1church1day.org/india-prayer-league.html నందుంచబడిన ప్రార్ధన అవసరతల కొరకు ప్రార్ధించండి.

2. ఇదే పద్ధతి గ్రామం, నగరం, రాష్ట్రము, దేశములో ఉపయోగించడం జరుగుతుంది.

3. సంఘాలను, సంస్థలను ఒకటిగా కలిసి ప్రార్ధిచుటకు పురికొల్పుతుంది.

నేను ఎఫెసీ 1:17-21 బట్టి మీ కొరకు ప్రార్ధిస్తున్నాను. మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, ఆయన మహిమైశ్వర్యమెట్టిదో మీరు తెలుసుకొనవలెనని, మీకు జ్ఞానమును ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు, నేను నా ప్రార్ధనలయందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను.

యేసు నామములో,

టిమ్ టేలర్,

అపోస్తులు

https://kingdomleague.org/ & https://1church1day.org/